యువత మత్తుకు బానిస కావొద్దు

- మంత్రి సీతక్క
- కొత్తగూడలో వాలీబాల్ పోటీల ముగింపు

కొత్తగూడ, ఆగస్టు 14: యువత మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని పాడు చేసుకోవద్దని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం రాత్రి గూడూరు సర్కిల్ పరిధిలో పోలీసులు వాలీబాల్ టోర్నమెంట్‌ను కొత్తగూడ, గూడూరు, గంగారం మండలాల క్రీడాకారులు పాల్గొన్నారు. క్రీడలు మూడురోజుల పాటు ఘనంగా జరిగాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క పాల్గొని మాట్లాడారు. యువతరమే దేశ రక్షణ కోసం పాటుపడాలన్నారు. యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నానికి అభినందనలు తెలిపారు. గెలుపుపొందిన కొత్తగూడ టీమ్‌కు బహుమతులు ప్రదానం చేశారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, గూడూరు సీఐ బాబురావు, ఎస్సై కుశకుమార్, రవి కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి సీతక్క, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

ముస్లింల సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

చిన్నగూడూరు, ఆగస్టు 14: ముస్లింల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని డోర్నకల్ ఎమ్మెల్యే, విప్ రామచంద్రూ నాయక్ అన్నారు. బుధవారం మున్సిపల్ కేంద్రంలోని మస్జిద్ ఏ రహమానియా సదర్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లింల ఆత్మీయ ఐక్యత సమ్మేళనం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ హౌసింగ్ బోర్డు మసీద్ నిర్మాణం కోసం కృషి చేస్తానని అన్నారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే మరిపెడ ఎస్సీ గురుకులంలో నిద్ర చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం జ్యోతిబా పూలే బీసీ గురుకులాన్ని సందర్శించారు. క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను డీఎంహెచ్ఓ మురళీధర్, కురవి ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఎంబీటీ రాష్ట్ర అధ్యక్షుడు అంజాతుల్లాఖాన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరతచంద్రారెడ్డి, రాష్ట్ర నాయకుడు నూకల నరేశ్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘువీరారెడ్డి, అష్జల్, రాంలాల్, అంబరీష, బది ఉజ్జామా, సాదిక్, సాజిత్, సర్వర్, యాకూబ్‌పాషా ఉన్నారు.

రైతు సంక్షేమమే ధ్యేయం

కురవి: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రూనాయక్ అన్నారు. సీరోలు మండలం చింతపల్లి వద్ద విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం రైతుపొలం బాట కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన విప్ మాట్లాడుతూ వ్యవసాయానికి విద్యుత్ సమస్య లేకుండా చేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. డీఈ విజయ్, ఏడీఈ రమేశ్, ఏఈ జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు.

ముస్లింల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

గంగారం, ఆగస్టు 14: గిరిజనులకు ఐటీడీఏ ఏటూరునాగారం ద్వారా అందించే పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలని పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శి రాములు సూచించారు. బుధవారం స్థానిక జీపీ కార్యాలయంలో పీసా మొబిలైజర్ పర్షిక వీరస్వామి ఆధ్వర్యంలో పీసా గ్రామ సభ జరిగింది. జీపీ కార్యదర్శి మాట్లాడుతూ గిరివికాస్ స్కీంకు భూమి పత్రాలు, రేషన్‌కార్డు, ఉపాధిహామీ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్‌లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాల్వలు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తీర్మానం చేశారు. పీసా మొబిలైజర్ వీరస్వామి, కార్యదర్శి లక్ష్మన్‌రావు, అంగన్‌వాడీ టీచర్ కస్తూరీ, ఆశావర్కర్ రజిత పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

CHANGE OF NAME
★ I, JEREEPOTHULA SATHISH (Old Name) S/o J. MALLESH H.No. 2-7-873, Alipura, Subedari, Hanamkonda Town & Dist.-506001, T.S, Have changed my name as JERIPOTHULA SATHISH (New Name) S/o JERIPOTHULA MALLESH for all purposes.
NTW-000

WANTED
jobs Apply Now!
★Urgent Wanted Helpers for Paragon Footwear Shop in Kasibugga, Warangal. Salary: 12,000/-. Contact: 9292000003.
NT-03549

CHANGE OF NAME
I, NALLA SOMAIAH S/o NALLA RAMAIAH (Old Name) Shall henceforth be known as NALLA SOMIREDDY S/o NALLA RAMAIAH (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

CHANGE OF NAME
I, NALLA NARESH S/o NALLA NAGAIAH (Old Name) Shall henceforth be known as NALLA NARESH REDDY S/o NALLA NAGIREDDY (New Name) and R/o H.No. 1-8, Raghavapuram Vill, Palakurthy Mdl, Jangaon Dist. T.S. India Solemnly Declare

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

స్వాతంత్ర్య వేడుకలకు అన్ని ఏర్పాట్లు

- ఎస్పీతో కలిసి ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14: స్వాతంత్ర్య వేడుకలకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులు ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టొప్పోతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర్య సమర యోధులు, పుర ప్రముఖులు, అతిథులకు ప్రొటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రౌండ్ శానిటేషన్, తాగునీరు, సౌకర్యాలు కల్పించాలన్నారు. వివిధ శాఖల అభివృద్ధిపై ఫొటో ఎగ్జిబిషన్, శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు అధికారులను నియమించాలన్నారు. ఏఎస్పీ చెన్నయ్య, ఆర్డీవో అలివేలు, జడ్పీ సీఈవో నర్మద, మున్సిపల్ కమిషనర్ రవీందర్, తహసీల్దార్ భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

సీహెచ్‌సీ తనిఖీ

గూడూరు: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సీహెచ్‌సీ)ను కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం తనిఖీ చేశారు. తొలుత డాక్టర్ల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. దవాఖానలోని గదులను తిరిగి చూశారు. ఇన్ పేషెంట్ గదుల్లో రోగులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైద్యసేవల గురించి ఆరా తీశారు. వైద్యులతో కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, దవాఖానలోని మందులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. దవాఖానలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు జీతాలు రావడంలేదని విన్నవించగా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్ననాగారంలో గాలివాన బీభత్సం

ఇనుగుర్తి, ఆగస్టు 14: మండలంలో మంగళవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. చిన్ననాగారంలో నాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని సాగు చేసిన పత్తి పంట మొత్తం నేలవాలింది. సుమారు రూ.1.50లక్షలు నష్టపోయినట్లు బాధిత రైతు గుడాల రవీందర్‌రెడ్డి వాపోయాడు. చిన్ననాగారం సబ్‌స్టేషన్‌లో రాత్రి విధులు నిర్వర్తించిన ఎల్లగౌడ్, వెంకన్న తమ బైక్‌లను సబ్‌స్టేషన్ ఆవరణలో పెట్టుకున్నారు. రాత్రి గాలివాన బీభత్సానికి వేపచెట్టు కూలి బైక్‌లపై పడి ధ్వంసమయ్యాయి. మీర్యతండా గ్రామపంచాయతీ పంతులుతండాలో కరెంటు పోల్ విరిగి పడింది. ఆ సమయంలో కరెంటు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

పాడైన పత్తిచేనులో కౌలురైతు రవీందర్‌రెడ్డి

జిల్లా వైద్యాధికారిని కలిసిన డాక్టర్లు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన మురళీధర్‌ను బుధవారం జిల్లా పల్లె దవాఖానల అసోసియేషన్ డాక్టర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. డాక్టర్లు శ్రీకాంత్, నవీన్, షఫీ, వాణి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

ఎమ్మెల్యే మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో వార్డు కౌన్సిలర్లతో కలిసి పట్టణ లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పిస్తామన్నారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. మానుకోట పట్టణంలో 96 మంది లబ్ధిదారులకు రూ.96,11,136 కల్యాణలక్ష్మీ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఘణపురపు అంజయ్య, పోతురాజు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

'విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు'

నెల్లికుదురు: అధికారులు విధులపై నిర్లక్ష్యం వహించొద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్ అన్నారు. మండలంలోని వివిధ శాఖల అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహించే వారిపై శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాలని, అధికారులు ఫొటోలకు పోజులిచ్చే విధానాన్ని మానుకోవాలన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రభుత్వానికి మచ్చతెచ్చేలా చేస్తే ఆయా అధికారులపై వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. రెవెన్యూ, పోలీసు, గ్రామపంచాయతీ, అగ్రికల్చర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

18న సేవాలాల్ సేన చలో మానుకోట

డోర్నకల్/ కురవి, ఆగస్టు 14: ఈనెల 18న సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహించే చలో మానుకోట జిల్లా సదస్సు నిర్వహించనున్నారు. ఈమేరకు జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కురవి మండలం నేరడ బాల్యతండాలో కరపత్రాలను సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ నాయకుడు భూక్య నరేష్‌నాయక్ ఆవిష్కరించారు. ఈనెల 18న ఉదయం 10 గంటలకు పేరాల లక్ష్మి కట్టయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగే సేవాలాల్ సేన జిల్లా సదస్సుకు వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్ హాజరు కానున్నట్లు తెలిపారు. సీరోలు మండలం మన్నెగూడెంలో సేవాలాల్ సేన జిల్లా సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. సీరోలు మండల అధ్యక్షుడు తేజావత్ ప్రసాద్ మాట్లాడారు.

డోర్నకల్: కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ప్రసాద్

ఊరు కోసం రోడ్డు మరమ్మతు

గార్ల, ఆగస్టు 14: వాహనాల రాకపోకలకు పాడైపోయిన రోడ్డు మరమ్మతుకు ఓ దాత ముందుకు వచ్చారు. బుద్దారం తండా నుంచి బుద్దారం గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బీ శాఖ రోడ్డు సీతారామ ప్రాజెక్టుకు చెందిన వాహనాల రాకపోకలతో రోడ్డు దెబ్బతిన్నది. గ్రామ వాహనదారులు రోడ్డుపై వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది గమనించి బుద్దారం గ్రామానికి చెందిన దాత రావూరి వెంకట్రామయ్య కుమారుడు కిషోర్ సొంతంగా రూ.2లక్షల వ్యయంతో రోడ్డు మరమ్మతులు చేపట్టారు. ఈ మేరకు బుధవారం మరమ్మతులు ప్రారంభించగా గ్రామస్తులు అభినందించారు. బానోత్ రమేశ్ పాల్గొన్నారు.

మరమ్మతులను ప్రారంభిస్తున్న వెంకట్రామయ్య

బీరయ్య కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న కవిత

కార్యకర్తలను కాపాడుకుంటా

కేసముద్రం, ఆగస్టు 14: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత అన్నారు. మండలంలోని ఉప్పరపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లి బీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబ సభ్యులను మాజీ ఎంపీ కవిత బుధవారం పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ నాయకులు నీలం దుర్గేశ్, కముటం శ్రీనివాస్, శ్రీరామోజ్ మహేశ్వరాచారి, మంచాల యాకరాజ్యం, ఎల్లబోయిన సారయ్య, పలుస ఉపేందర్, ఏర్పుల వెంకన్న, పలుస సంపత్, సోమ రమేశ్ ఉన్నారు.

ఎంఈవోపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14: అక్రమాలకు పాల్పడుతున్న ఎంఈవో పూల్‌చంద్‌పై చర్యలు తీసుకోవాలని లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు శివవర్మనాయక్ అన్నారు. జిల్లాలో ఎనిమిది మండలాలకు ఇన్‌చార్జి ఎంఈవోగా తనకు అనుకూలంగా ఉన్న టీచర్లనే డిప్యూటేషన్ చేస్తున్నారని తెలిపారు. విచారణ జరిపించాలని కోరారు. తరుణ్, ఆదిత్య, యశ్వంత్, సాగర్ పాల్గొన్నారు.

'పోడు రైతులకూ రుణ సౌకర్యం'

బయ్యారం, ఆగస్టు 14: రుణమాఫీ పొందిన పోడు రైతులు మళ్లీ రుణం తీసుకోవచ్చని బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. బయ్యారం సొసైటీ పరిధిలో 778మంది పోడు రైతులకు రూ.1,98,42,648 రుణమాఫీ అయ్యిందని తెలిపారు. ఆయా రైతులకు మళ్లీ రుణం ఇవ్వొద్దని డీసీసీబీ నుంచి ఆదేశాలు రాగా, ఎమ్మెల్యే కోరం కనకయ్య, మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు తెలియజేసి వారు కూడా రుణం పొందేలా సర్క్యులర్ జారీ చేయించినట్లు తెలిపారు. సొసైటీ డైరెక్టర్లు వేల్పుల శ్రీనివాస్, జూలకంటి సీతారాంరెడ్డి, రాసమళ్ల నాగేశ్వరావు పాల్గొన్నారు.

రూ.2లక్షల ఎల్‌వోసీ అందజేత

ఇనుగుర్తి, ఆగస్టు 14: మండల కేంద్రానికి చెందిన దుబ్బాక రవి కుమారుడు రణధీర్(22) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి తండ్రి బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను కలవగా, వెంటనే స్పందించి రూ.2లక్షల విలువైన ఎల్‌వోసీని బుధవారం అందజేశారు.

ఎల్‌వోసీ అందజేస్తున్న ఎంపీ

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14 : కోల్‌కతాలోని వైద్య కళాశాల హాస్పిటల్‌లో జూనియర్ వైద్యురాలిపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని జూనియర్ డాక్టర్ మధు అన్నారు. బుధవారం పట్టణంలోని వైద్య కళాశాల విద్యార్థులు ప్లకార్డ్స్‌తో నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా కఠినచర్యలు తీసుకోవాలన్నారు. వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు పాల్గొన్నారు.

ఏఐటీయూసీలో చేరిక

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14 : పట్టణంలోని ట్రాక్టర్ ఓనర్స్ అండ్ డ్రైవర్ కార్మికులు బుధవారం ఏఐటీయూసీలో చేరారు. జిల్లా అధ్యక్షుడు బీ అజయ్ సారథి, రేషపల్లి నవీన్, పెరుగు కుమార్, మల్లికార్జున్, నరసింహ, సతీష్, రమేశ్ పాల్గొన్నారు.

ఫకీరాతండాలో జ్వరాలు

డోర్నకల్, ఆగస్టు 14: ఫకీరతండా జ్వరాలు ప్రబలుతున్నాయి. దోమలు పెరగడంతో తండా ప్రజలు జ్వరాల బారిన పడ్డారు. తండాలో పారిశుధ్యం లోపించిందని, వైద్య సిబ్బంది దోమలమందు స్ప్రే చేయించాలని స్థానికులు కోరుతున్నారు. పీహెచ్‌సీ వైద్య సిబ్బంది తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి, మందులు అందజేయాలని అంటున్నారు.

ఉప్పరగూడెంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

పెద్దవంగర, ఆగస్టు 14: మండలంలోని ఉప్పరగూడెం శివాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన పూజలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వి.రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాం సుధీర్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మాజీ సర్పంచ్ దుంపల జమున–సమ్మయ్య, వేముల రఘు, పాశం ఉప్పలయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలం సోమయ్య, మాజీ ఉప్పస రపంచ్‌లు పాల్గొన్నారు.

పూజల్లో బీఆర్ఎస్ నాయకులు

కొత్తగూడకు చేరిన అబిద్ హజ్ పాదయాత్ర

కొత్తగూడ, ఆగస్టు 14: హజ్‌యాత్రకు పాదయాత్ర చేస్తున్న మహమ్మద్ అబ్దుల్ ఆబిద్ కొత్తగూడకు చేరగా ముస్లింలు ఘనంగా స్వాగతం పలికారు. భద్రాద్రి జిల్లా ఇల్లందులో బయల్దేరి కొత్తగూడకు చేరగా జాతీయజెండాలతో ఎదురెళ్లి స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీగా నిర్వహించారు. అబిద్‌ను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ యాత్ర 9వేల కిలోమీటర్లు పదినెలలపాటు సాగుతుందన్నారు.

అబిద్‌తో కొత్తగూడ ముస్లింలు

రేకులు, సిమెంట్ అందిస్తున్న పవన్‌కల్యాణ్

నిరుపేదకు ఆర్థికసాయం

కేసముద్రం, ఆగస్టు 14: మండలంలోని సబ్‌స్టేషన్ తండాలో నిరుపేద గుగులోత్ సురేశ్ ఇంటి నిర్మాణానికి అదే తండాకు చెందిన బాదావత్ పవన్‌కల్యాణ్ రూ.25వేల ఆర్థికసాయాన్ని బుధవారం అందించారు. ప్లాస్టిక్ కవర్లు కప్పుగా వేసుకొని గుడిసెలో ఉంటున్నారు. దీంతో పవన్‌కల్యాణ్ రూ.25వేల విలువైన రేకులు, స్తంభాలు, పైపులు, సిమెంట్, ఇసుక అందించారు. పవన్‌కల్యాణ్‌ను తండావాసులు గుగులోత్ వీరన్న, రాజశేఖర్, వాంకుడోత్ చక్రు, కృష్ణ, వీరు, నరేశ్, బాలు అభినందించారు.

వ్యాపారులు నిబంధనలు పాటించాలి

తొర్రూరు, ఆగస్టు 14: వ్యాపారులు నిబంధనలు పాటించాలని జిల్లా తూనికలు, కొలతల శాఖ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, ఇతర వ్యాపార సముదాయాల్లో తనిఖీ నిర్వహించారు. నిబంధనలు పాటించని వ్యాపారులకు జరిమానా విధించి, పలువురుపై కేసు నమోదు చేశారు. ఆయన మాట్లాడుతూ ఎవరైనా తూకం రాళ్లు, కాంటాలు రెండేళ్లకు ఒకసారి, ఎలక్ట్రానిక్ కాంటాలు ఏడాదికి ఒకసారి సరిచూసుకుని, తూనికలు కొలతల శాఖ ముద్రలు వేయించుకోవాలని సూచించారు. డీసీఐసీ జిల్లా బాధ్యుడు వింజమూరి సుధాకర్ పాల్గొన్నారు.

తొర్రూరులో తనిఖీలు

మార్కెట్‌కు ఐదు రోజులు సెలవులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14 : వ్యవసాయ మార్కెట్‌కు ఐదు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి షంశీర్ ఒక ప్రకటనలో తెలిపారు. 15న స్వాతంత్ర్య దినోత్సవం, 16న శుక్రవారం వరలక్ష్మీవ్రతం, 17న శనివారం వారంతపు సెలవు, 18న ఆదివారం, 19న రాఖీ పౌర్ణమి కావడంతో మార్కెట్‌కు సెలవులు ఉంటాయని వివరించారు. రైతులు గమనించి సరుకులను తిరిగి 20న మార్కెట్‌కు తీసుకురావాలని కోరారు.

సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలి

డోర్నకల్, ఆగస్టు 14: సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బండి నరసింహ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం ఆవరణలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అధ్యక్షత వహించగా సీనియర్ ఉపాధ్యాయుడు జిల్లా కమిటీ సభ్యుడు తుమ్మ వెంకటప్పయ్య ఎస్‌టీఎఫ్ 25ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండావిష్కరణ చేశారు. అనంతరం సమావేశంలో బండి నరసింహరావు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీ.వివేక్, మండల ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, శంకర్, రాములు, సీతారాములు, లక్ష్మిప్రసాద్, అమీన్, దేవేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హామీలను నెరవేర్చాలి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 14 : అసెంబ్లీ ఎన్నికల సమయలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ఈదులపూసపల్లిలో ఆయన మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని, పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వాలని, ఆటోడ్రైవర్లకకు నెలకు రూ.12వేలు అందించాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈనెల 22న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ప్రజలు మద్దతు ప్రకటించాలని కోరారు. సూర్యం, భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, కట్టయ్య, మల్లేశ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

'సీతారామ' నీళ్లు ఏజెన్సీకి ఇవ్వాలి

గార్ల, ఆగస్టు 14: సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ మండలాలకు ఇవ్వాలని న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవునూరి మధు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ ద్వారా సాగునీళ్లు మళ్లించి ఏజెన్సీ రైతులకు పంట సాగుకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, రాష్ట్ర కోశాధికారి వెంకటేశ్వర్లు మండల నాయకులు జడ సత్య నారాయణ, గుగులోత్ సక్రు, బండారి ఐలయ్య పాల్గొన్నారు.

జిన్నలవాగుపై బ్రిడ్జి నిర్మించాలి

చిన్నగూడూరు, ఆగస్టు 14: మండల కేంద్రం శివారులోని జిన్నలవాగుపై బ్రిడ్జి నిర్మించాలని గుండంరాజుపల్లి గ్రామస్తులు వాగు నీటిలో నిల్చుని బుధవారం నిరసన తెలిపారు. వానకాలంలలో మండల కేంద్రానికి రావాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. చిన్నగూడూరు నుంచి పగిడిపల్లి, గుండంరాజుపల్లి మీదుగా నర్సింహులపేటకు రోడ్డు ఉన్నప్పటికీ వానలుకురిస్తే వాగు ఉప్పొంగి రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నట్లు తెలిపారు. నిరసనలో దొంతు స్టాలిన్ శ్రీనివాస్, గౌతమ్, విజయ్ ఉన్నారు.

నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

మున్సిపల్ కమిషనర్‌కు ఎస్సీల వినతి

మరిపెడ, ఆగస్టు 14: మరిపెడ మున్సిపాలిటీ పరిధి ఎస్సీ కమ్యూనిటీ భవనాన్ని ఎస్సీలకు అప్పగించాలని బుధవారం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం కమిషనర్ వెంకటస్వామికి వినతిపత్రం అందించారు. మూడే